# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ




**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన

మిగతా 2 లో...


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 20 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6


"శుక్రవారం హైదరాబాద్ నగరం బంజార జాతి ఆవేదన, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి గర్జనలకు ప్రతిధ్వనిగా మారింది. తాండాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన లంబాడీలు ఇందిరా పార్కు నేలను కంపింపజేశారు. "మన హక్కులు, మన భాష, మన అస్తిత్వం" అన్న నినాదాలతో ఆకాశాన్ని చీల్చారు. హస్తకళా దుస్తులు, జాతి రంగులతో ఊరూరి నుంచి తరలి వచ్చిన ప్రజలు అక్కడి వాతావరణాన్ని గర్జనతో నింపేశారు. గోర్ బోలీకి గుర్తింపు, ఎస్టీ జాబితాలో రక్షణ, రాష్ట్ర ప్రభుత్వ కుట్రలపై ప్రతిఘటన.. ఈ మూడు అంశాలపై కేంద్రీకృతమైన ఈ సభ, లంబాడీల చరిత్రలో నిలిచిపోయే ఘట్టమైందని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. ఈ సభలో వేదికపైకి వచ్చిన ప్రతి నాయకుడు లంబాడీల హక్కులు, భాషా గుర్తింపు, రాజకీయ కుట్రలు, భవిష్యత్ పోరాట దిశలపై గళమెత్తారు."



# తాండాల తడాఖా... పట్నం షేక్...

5 లో

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

- గోర్ బోలీకి గుర్తింపు, ఎస్టీ హక్కులకు రక్షణ – లంబాడీల ఏకగళం
- తాండాల నుంచి తరలి వచ్చిన వేలాది బిడ్డలతో కంపించిన పట్నం
- అంబేద్కర్ సిద్ధాంతాలతో పోరాటం కొనసాగిస్తాం – సీతారాం నాయక్
- 14 కోట్ల లంబాడీలకు గుర్తింపు ఇవ్వకపోవడం ఘోర అన్యాయం – డిటి నాయక్
- కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని సమాజం ఇక సహించదు
- ఇక నుండి ఆత్మగౌరవ గర్జన సభలు షురు అంటూ హెచ్చరిక..




## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

# జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

- బోరు నీటి నమూనాలు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ కు తరలింపు
- టాయిలెట్లు మరుగుదొడ్లను పాఠశాలకు అప్పగించిన కాంట్రాక్టర్
- పాఠశాలలో పర్మినెంట్ గా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలి తల్లిదండ్రులు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** ప్రజా జ్యోతి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన "కలుషిత నీటిని తాగి అవస్థ పడుతున్న విద్యార్థులు "అనే కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. శుక్రవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని చేతిపంపు నీరు, బోరు మోటర్ నీటిని అధికారులు సేకరించి ల్యాబ్ కు పంపించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ

మిగతా 2 లో...




# పార్కింగ్ ఓకే.. షెడ్డ్ నిల్..!

- సైకిల్ స్టాండ్ లో షెడ్ లేక ఆరు బయట పార్కింగ్
- ఎండకు ఎండి వానకు తడిసి పాడైపోతున్న వాహనాలు
- ఇష్టానుసారంగా ధరలు
- కానరాని ధరల పట్టిక
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి







(మొదటి పేజీ తరువాయి...)

ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఏఈఆర్వోలు ధారా ప్రసాద్, పుల్లయ్య, ఎన్నికల నిర్వహణ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

# నాయకత్వ ప్రతిభకు దక్కిన గౌరవం..

- అత్యుత్తమ సీఎండీగా బలరామ్ ఎంపిక..
- సింగరేణి విస్తరణలో కొత్త దిశలు
- కార్మిక సంక్షేమానికి ప్రత్యేక గుర్తింపు
- సమష్టి కృషికి దక్కిన జాతీయ అవార్డు..





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ఎన్.బలరామ్ మరోసారి తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీగా ఎంపికై ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ ఆర్ ఎం కాంగ్రెస్ అవార్డును స్వీకరించారు. గురువారం సాయంత్రం బెంగళూరులో జరిగిన జాతీయ సదస్సులో ఈ అవార్డు ఆయనకు ప్రదానం చేశారు. సింగరేణిని అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా, సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసి, వ్యాపార విస్తరణలో కొత్త దిశలు చూపినందుకే ఈ అవార్డు లభించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంలో ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ ఛైర్మన్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

### విశ్వవ్యాప్తంగా విస్తరించే సంకల్పం..

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు దక్కిన ఈ ప్రతిష్టాత్మక అవార్డు ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాదు.. సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి ప్రతీకగా నిలిచింది. అభివృద్ధి, వ్యాపార విస్తరణ, కార్మిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ.. ఈ నాలుగు దిశల్లో ఒకేసారి అడుగులు వేస్తూ సింగరేణిని భవిష్యత్తు వైపు నడిపిస్తున్న బలరామ్ నాయకత్వం ఇప్పుడు జాతీయ వేదికపై గుర్తింపు పొందింది. ఈ గౌరవం సింగరేణి ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లడమే కాకుండా, రాబోయే కాలంలో విశ్వవ్యాప్తంగా విస్తరించే సంస్థగా నిలుస్తుందన్న సంకేతాన్ని ఇస్తోంది. సంస్థను బలోపేతం చేసేందుకు.. రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహానికి, బలరాం సంకల్పానికి ఈ అవార్డు ఓ మైలురాయిగా నిలుస్తుంది.

### బలరాం నేతృత్వంలో..

బలరామ్ నేతృత్వంలో సింగరేణి తొలిసారిగా ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడం విశేషం. కర్ణాటకలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ పొందడం, రాజస్థాన్‌లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు దిశగా ఒప్పందాలు కుదుర్చుకోవడం సంస్థ విస్తరణలో కొత్త మైలురాళ్లుగా నిలిచాయి. కార్మిక సంక్షేమం, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి చర్యల్లోనూ ఆయన ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా ప్రతి కార్మికుడికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేల మొక్కలు నాటడం విశేషంగా గుర్తింపు పొందాయి. ప్రధానంగా గత ఏడాది కాలంలో చేపట్టిన ఈ విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ చర్యలకు ప్రతిఫలంగా ఈ అవార్డు లభించినట్లు నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. "ఈ అవార్డు నా వ్యక్తిగత విజయానికి కాదు, సింగరేణి కార్మికులు, అధికారులు కలసి సాధించిన ఫలితం. రాబోయే రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడం కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలి" అని సింగరేణియులను ఉద్దేశించి అన్నారు.




# పార్కింగ్ ఓకే.. షెడ్డ్ నిల్..!

- సైకిల్ స్టాండ్ లో షెడ్ లేక ఆరు బయట పార్కింగ్
- ఎండకు ఎండి వానకు తడిసి పాడైపోతున్న వాహనాలు
- ఇష్టానుసారంగా ధరలు
- కానరాని ధరల పట్టిక
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

**కొత్తగూడెం,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** లక్షల రూపాయలు పోసి కొనుగోలు చేసిన తమ వాహనాలను, ప్రయాణికులు భద్రత కోసం సైకిల్ స్టాండ్ లో ఉంచి వెళ్తే, అవి మరమ్మతులకు గురి అవుతున్నాయి . కారణం పార్కింగ్ టెండర్ దక్కించుకున్నారు. కాని షెడ్డు వేయడం మరిచిపోయారు. మా డబ్బులు మాకు వస్తే చాలు,వాహనాలు ఎండకు ఎండి, వానకు తడిస్తే మాకేంటి అనే ధీమాలో పార్కింగ్ సిబ్బంది ఉన్నారు. జిల్లా కేంద్ర ఉన్న ప్రధాన ఉన్న కొత్తగూడెం బస్టాండ్ కావడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల రద్దీ బాగా ఉండటంతో, వందలాది వాహనాలు ఆర్టీసీ సైకిల్ స్టాండ్ కు పార్కింగ్ కోసం ప్రయాణికులు తమ వాహనాలను ఉంచి వెళుతూ ఉంటారు. పైన షెడ్డు ఉండదు కింద వర్షం వస్తే మొత్తం బురద మాయమై వాహనాలు కింద పడి డ్యామేజ్ అవుతున్నాయి. ధరల విషయానికొస్తే రోజుకు ద్విచక్ర వాహనానికి 4 గంటలకు 10 రూపాయలు, 12 గంటలకు 20 , 24 గంటలకు 30 రూపాయలు తీసుకోవాలి. కానీ సైకిల్ స్టాండ్ సిబ్బంది వారి ఇష్టానుసారంగా వాహనదారులను నుంచి సమయాన్ని బట్టి వారికి నచిన రేట్లు తీసుకుంటూ ప్రయాణికులకు నిలువు దోపిడీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి .గతంలో ఆర్టీసీ సిబ్బంది ధరల పట్టిక పెట్టగా, అది ఇప్పుడు తీసివేశారు . అయినా అధికారులు అటువైపుగా పట్టించుకున్న దాఖలాలు లేవు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి తమ వాహనాలకు భద్రత కల్పించి అధిక ధరల నియంత్రించాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు





(మొదటి పేజీ తరువాయి...)

పైప్ లైన్ కాంక్రీట్ నిర్మాణాల వల్ల పాక్షికంగా దెబ్బతినడంతో వాటిని వెంటనే పునరుద్ధించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మిషన్ భగీరథ నీళ్లు పాఠశాలలో మూడు పైపు లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టాయిలెట్లు మరుగుదొడ్ల నిర్మాణం వల్ల పైపులు పాక్షికంగా దెబ్బతిన్నాయని వాటిని వెంటనే పునర్ధిస్తామన్నారు. అలాగే పాఠశాలలో ఉన్న చేతి పంపు నీరు, అలాగే బోర్ నీటిని వాటర్ పరీక్షల కోసం నమూనాలు సేకరించి ల్యాబ్ పంపించడం జరిగిందన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన టాయిలెట్లు, మరుగుదొడ్లను, సదర్ కాంట్రాక్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం ఉప్పల్ రెడ్డి కి అప్పగించారు. దీంతో విద్యార్థులకు టాయిలెట్, మరుగుదొడ్ల, సమస్య పూర్తిగా పరిష్కారం అయింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజా జ్యోతి దినపత్రికకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషిచేసిన ప్రజా జ్యోతి యాజమాన్యానికి అలాగే మండల రిపోర్టర్ కి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... పాఠశాలలో ముఖ్యంగా మంచినీటి సమస్య ఉందన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తే విద్యార్థులందరికీ నీటి కష్టాలు తీరుతాయి అన్నారు. కావున అధికారులు ఎమ్మెల్యే స్పందన స్పందించి ఆర్వో ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.



# జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

- రెండు లక్షలు ఉద్యోగ హామీ అమలు చేయాలి
- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్




**కొత్తగూడెం,సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీని పూర్తిగా అమలు చేయాలని అదేవిధంగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలు భారతీయ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సంవత్సరంన్నరపూర్తవుతున్న ఇచ్చిన ఆమెని పూర్తిగా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని మరిచించారు యూత్ డిక్లరేషన్ ప్రకటించిన ఏ ఒక్కటి పూర్తిగా మలకాదులు కాలేదు కేవలం 60 వేలు మాత్రమే భర్తీ చేశారు. ప్రతి నిరుద్యోగ యువతకి ఉద్యోగం వచ్చేంతవరకు నాలుగువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామనీ ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. అదేవిధంగా గ్రూప్స్ పరీక్షలు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది మరో వైపు టీజీపీఎస్సీ కూడా నోటిఫికేషన్ల విడుదలలో, పరీక్షల నిర్వహణలో పూర్తి వైఫల్యం చెందింది. గ్రూప్ 1పరీక్షను పలుమార్లు వాయిదా వేయడం ద్వారా నిరుద్యోగులు తీవ్ర ఆవేదంలో ఉన్నారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా తీవ్ర వైపల్లించింది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రెయంబవులు కష్టపడే చదువుకున్న వారికి పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం మూలంగా వారికి తీవ్ర నష్టం జరుగుతుంది. టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు టీజీపీఎస్సీ బాధ్యత రాహిత్యం అన్నారు.నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని, పరీక్షలను నాణ్యతగా పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులతో చర్చించి మార్గనిర్దేశం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యూపీఎస్సీ తరహా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పుడు దాన్ని పట్టించుకోవడం లేదు. పరీక్షల నిర్వహణను గాలికి వదిలేసిన ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అమలు చేయకపోవడం కాకుండా దేశవ్యాప్తంగా నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని అన్నారు ఉద్యోగాలు పాద అవకాశాలు కల్పించకుండా యువతను మతతత్వం వైపు నడుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మూలంగా దేశంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉన్నది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వమే నడపాలి తద్వారా యువతకు ఉపాధి కల్పన చర్యలు చేపట్టాలి.స్కిల్ ఇండియా నినాదానికే పరిమితమైంది కొత్త ఉద్యోగాలు కల్పన లేదు. డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసై యువత పెడమార్గం పడుతున్నారు. దీన్ని నివారించాల్సిన పాలక ప్రభుత్వాలు పట్టినట్లుగా ఉంటున్నవి. డ్రగ్స్ గంజాయిలను అరికట్టాలని స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ,నాయకులు మధు,విజయ్, అమల, వీరబాబు, జగన్, సంతోష్, రఘు, శశి, సిందుజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ రాఘసుమ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ముందస్తు వేడుకలు విద్యార్థినుల ఉత్సాహంతో సందడి చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. జాన్ మిల్టన్ హాజరై మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయ విశిష్టతను ప్రతిబింబిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నదని విద్యార్థులకు వివరించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి హవిలా, అధ్యాపకులు డాక్టర్ కపిలభారతి, డాక్టర్ నాగసమీరా, హిమజ, డాక్టర్ సుమలత, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీమతి రేవతి, శరణ్య, భవానీ, కల్పన, పూర్ణిమ, కృష్ణవేణి, ఊర్వసి, జ్యోతి, మధులత తదితరులు పాల్గొని వేడుకలకు రంగులద్దారు. విద్యార్థినులు బతుకమ్మలతో పాటలు పాడుతూ ఆటపాటలతో కళాశాల ప్రాంగణాన్ని రంజింపజేశారు.

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



**పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**క్ష్మీదేవిపల్లి డిగ్రీ కళాశాలలో శుక్రవారం "స్వచ్ఛతా హి సేవ"కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించిన ఎంపీడీవో విజయభా స్కర రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని సూచించారు."ప్రతి ఒక్కరూ వారం లో కనీసం రెండు గంటలు స్వచ్ఛందంగా శ్రమదానం చేయడం ద్వారా స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని సాధించవచ్చు"అని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్బిఎం కన్సల్టెంట్ రేవతి,ప్రిన్సిపల్ ప్రొఫెస ర్ పి.పద్మ,ఎంపీఓ చెన్నకేశవరావు, ఏపీవో పోరండ్ల రంగా,కళాశాల సిబ్బం ది డాక్టర్ జె.మాధవి,డాక్టర్ వి.కామేశ్వరరావు,ఎన్.శ్రీదేవి, డి.రమేష్,కార్యదర్శి వంశీకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది పుల్లయ్య, రజిత,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన సమ్మిళిత విద్య కోఆర్డినేటర్

**టేకులపల్లి,సెప్టెంబర్19,ప్రజాజ్యోతి:**టేకులపల్లి మండలంలోని ఎంపీపీఎస్. బొమ్మనపల్లి, జిహెచ్ఎస్.టేకులపల్లి, ఎంపియుపిస్ బద్దుతండా పాఠశాలలో జరుగుతున్న సిడబ్ల్యూఎస్ఎన్(దివ్యాంగ విద్యార్థులకు) మరుగుదొడ్ల నిర్మాణ పనులను జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ యస్.కె. సైదులు శుక్రవారం తనిఖీ చేశారు.పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ వారికి సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 17 మండలాలలో నూతన భవిత కేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నాయని వారు అన్నారు. 6 పాత భవిత కేంద్రాలలో రిపేర్ పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. జిల్లాలోని 40 పాఠశాలలలో దివ్యాంగులకు ప్రత్యేకంగామరుగుదొడ్లు నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని వారు తెలిపారు.ఈ సందర్శనలో అసిస్టెంట్ ఇంజనీర్ యూసఫ్, ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు, సమ్మిళిత విద్యారిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.




## కేజీబీవీ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**టేకులపల్లి,సెప్టెంబర్19,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు కబడ్డీ ఆడి అందరినీ అలరించారు. బాలికలు బతుకమ్మలను పేర్చి ఆనందోత్సాహాలతో ఆటలు ఆడి, పాటలు పాడి సంబరాలు జరుపుకున్నారు. కేజీబీవీ సంతు ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్ లో ప్లేట్ పంపిణీ



**ఇల్లందు, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:**మండలంలోని ముకుందపురంలో జిల్లా జగదంబ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ రమేష్నాయక్ ఆధ్వర్యంలో జగదంబ సేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజవత్ రాములు నాయక్ చేతుల మీదుగా శుక్రవారం అంగన్వాడి స్కూలులో ప్లేట్ పంపిణీ చేశారు. సందర్భంగా తేజవత్ రాములు నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఇప్పటివరకు అభివృద్ధి చెందలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలలో చదువుకున్న విద్యార్థులకు స్కూ ల్స్, హాస్టల్ లు సంక్రమంగా లేవని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జగదంబ సేన రాష్ట్ర ఇంచార్జ్ మాత శ్రీ జానకమ్మ, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కుడికాల ఆంజనేయులు, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కిషోరి బాయ్, జిల్లా నాయకులు బాలాజీ, సాదు సంపత్, సాదు శంకర్, సాదు దేశీయ, సాదు సోములా, సాదు శివశక్తులు, చంద్రకళ, అబ్బాయి, నీలాబాయి, టీచర్లు, సాధుసంతులు, మహిళలు పాల్గొన్నారు.

## బోడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి .శ్రీనివాస్ రెడ్డి



**టేకులపల్లి,సెప్టెంబర్19,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పి .శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణని మర్యాదపూర్వకంగా క లిసి పుష్పగుచ్చం అందజేశారు. స్టేష న్ సిబ్బంది ఎస్ఐపి శుభాకాంక్షలు తె లియజేశారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ పి. శ్రీకాంత్ తాళ్ల గూడెంకి బదిలీ పై వెళ్ళారు.

## ఇసుక లారీ బోల్తా





**చర్ల , సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలం జి పీ పల్లె గ్రామంలో లో శుక్రవారం లోడుతో ఉన్న ఇసుక లారీ బోల్తా పడింది.మొగల పల్లి ఇసుక రిచ్ లో ఇసుకను లోడ్ చేసుకొని వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడటం వలనే ఈప్రమాదం చోటు చేసుకుంది అని స్థానికులు సమాచారం తెలిపారు.ఊరు దాటిన తరువాత ఈ ప్రమాదం జరగడం వలన ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు అదే ఊరిలో జరిగి ఉంటే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగేది అని మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే :కూనంనేని

- జూనియర్ కళాశాలలో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**కొత్తగూడెం,సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** పెదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ.58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పెదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హోదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్ లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతి రాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం



**చర్ల, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం పోషణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా జాతీయ పోషణ మాసం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం ఈ ఏడాది సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 16వరకు కొనసాగుతుందని పోషణ మాసంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అంగన్వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది అందరు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రతి అంగన్వాడీ పరిధిలో గల లబ్ధిదారులు అందరికీ పోషణ మాసం యొక్క విశిష్టతను వివరిస్తూ ఆ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ప్రతి అంగన్వాడీ టీచర్ బాధ్యతగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు గ్రామస్తులకు అవగాహన కల్పించి వారితో పోషణ మాసం యొక్క ప్రతిజ్ఞను చేయించవలసిందిగా సిడిపిఓ అంగన్వాడి టీచర్లకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల లోని అందరు అంగన్వాడీ టీచర్లు , సిడిపివో చైతన్య , సూపర్వైజర్లు తాటి ఆదిలక్ష్మ, బందా .స్వరూప రాణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ పర్షిక నాగరాజు పాల్గొనడం జరిగినది.

## డైలీ వేజ్ వర్కర్ల జీతాలు విడుదల చేయాలి



**చర్ల, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో పెద మెడిసి లేరు గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వేజ్ వర్కర్లు సమ్మెకు శుక్రవారం బి ఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపుమేరకు ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు ఎస్ కె సాదిక్ నాయకత్వంలో సమ్మెకు సంఘీభావం తెలియచేసారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్లు సెక్రెటరీ మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లు 12 వ తేదీ నుండి సమ్మె చేస్తున్నరు అని వారికి రావలసిన జీతం బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి అని అన్నారు . అనేక సంవత్సరాల నుండి పాఠశాలలో వర్క్ చేయించుకుంటున్న వారిని పర్మినెంట్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు . ప్రభుత్వం ప్రజాపాలనని చెప్పి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుంది అని అన్నారు .వెట్టి చాకిరి చేయించుకుంటూ జీతం వస్తే గాని రోజు గడవని కార్మికులకు జీతాలు ఆపి వేస్తున్నారు అని అధికారులు వెంటనే స్పందించాలి అని ఐ టి డీ ఏ పీ ఓ వీరి సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాము అని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్యామల రామారావు, కారం కోటేష్, పూనమ్ నారాయణ, పూనం ముత్తయ్య, తాంబ నరసింహారావు, తాంబ లక్ష్మయ్య, పూజారి శ్రీను ,పూజారి మహేష్, ఎస్ కె వహీద్, అనేక మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సమస్యలపై మంత్రులను కలిసిన బిషప్ కౌన్సిల్





**ఇల్లందు, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:** క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ బిషప్ కౌన్సిల్ ప్రెసిడెంట్ విక్రం పాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ లను హైదరాబాదులోని వారి నివాసాలలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. నిత్యం క్రైస్తవులు ఎదుర్కొంటున్న బరియల్ గ్రౌండ్, కమ్యూనిటీ హాల్, ఫ్రీజర్ బాక్స్, చర్చిల నిర్మాణం, నిర్వహణ సడలింపు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రులు వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఇల్లెందుకు చెందిన రాష్ట్ర బిషప్ కౌన్సిల్ ఈసి సభ్యులు, తాళ్లూరి రత్నప్రభు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సహాయక కార్యదర్శి బిషప్ ఏసుపాదం, తెలంగాణ ఆర్గనైజర్ బిషప్ దేవకృప ఫ్రాన్సిస్, పొలిటికల్ వింగ్ చైర్మన్ ఆర్ఏ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాహితీ ప్రెషర్స్ డే వేడుకలు






**ఇల్లందు, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:** పట్టణంలోని సాహితి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సింగరేణి స్కూల్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు, సీనియర్ రచయిత, సామాజిక వేత్త చాగంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ కష్టపడితే ఏదైన సాధించవచ్చని, క్రమశిక్షణలో కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థులకు సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. అనంతరం సాహితి కళాశాల డైరెక్టర్ ఎంసి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకు పేద, ధనిక అనే తేడా ఉండదని, ఎవరు కష్టపడి చదివితే వారి సొంతం అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచి కన్న తల్లిదండ్రులు, పుట్టిన ఊరు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఇంటర్ ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. కళాశాల డైరెక్టర్ ఎంసి నాగిరెడ్డి – నిర్మల దంపతులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొద్దుల శ్రీనివాస రావు, సీనియర్ రచయిత, సామాజికవేత్త చాగంటి కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన పాఠశాలల జోనల్ స్థాయి గేమ్స్

- చదువులతో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టండి: సిఐ శ్రీలక్ష్మి.
- ఓరల్ చాంపియన్స్ అన్నపురెడ్డిపల్లి మండల విద్యార్థులు.




**జూలూరుపాడు, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** జూలూరుపాడు అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండమండలాల విద్యార్థినివిద్యార్థులు శుక్రవారం జూలూరుపాడు హైస్కూల్లో జరిగిన జోనల్ స్థాయి గేమ్స్ కు హాజరయ్యారు. కబడ్డీ, కోకో వాలీబాల్ సీనియర్స్ జూనియర్స్ విభాగాలకు జరిగాయి ఈ విభాగాలు ఓవరాల్ గా అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పథకాలను సాధించారు రెండో స్థానంలో చంద్రుగొండ మండలం మూడో స్థానం జూలూరుపాడు పథకాలను సాధించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.ఐ శ్రీలక్ష్మి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటలపై కూడా శ్రద్ధ పెట్టాలని ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక శ్రమ లేకుండా పోయిందని అందువల్ల ఆటలు కూడా విద్యార్థుల యొక్క శారీరక సామర్థ్యాలను పెంచుతాయని అన్నారు ప్రస్తుతం సెల్ఫోన్లో వినియోగం ఎక్కువైందని వాటిపై శ్రద్ధను తగ్గించాలని చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓ జుంకీలాల్ హెచ్ఎం లక్ష్మీ నరసయ్య తోపాటు వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.



> శుక్రవారం హైదరాబాద్ నగరం బంజార జాతి ఆవేదన, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి గర్జనలకు ప్రతిధ్వనిగా మారింది. తాండాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన లంబాడీలు ఇందిరా పార్కు నేలను కంపింపజేశారు. “మన హక్కులు, మన భాష, మన అస్తిత్వం” అన్న నినాదాలతో ఆకాశాన్ని చీల్చారు. హస్తకళా దుస్తులు, జాతి రంగులతో ఊరూరి నుంచి తరలి వచ్చిన ప్రజలు అక్కడి వాతావరణాన్ని గర్జనతో నింపేశారు. గోర్ బోలీకి గుర్తింపు, ఎస్టీ జాబితాలో రక్షణ, రాష్ట్ర ప్రభుత్వ కుట్రలపై ప్రతిఘటన.. ఈ మూడు అంశాలపై కేంద్రీకృతమైన ఈ సభ, లంబాడీల చరిత్రలో నిలిచి పోయే ఘట్టమైందని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. ఈ సభలో వేదికపైకి వచ్చిన ప్రతి నాయకుడు లంబాడీల హక్కులు, భాషా గుర్తింపు, రాజకీయ కుట్రలు, భవిష్యత్ పోరాట దిశలపై గళమెత్తారు.



# తాండాల తడాఖా... పట్నం షేక్...

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**● గోర్ బోలీకి గుర్తింపు, ఎస్టీ హక్కులకు రక్షణ – లంబాడీల ఏకగళం ● తాండాల నుంచి తరలి వచ్చిన వేలాది బిడ్డలతో కంపించిన పట్నం ● అంబేద్కర్ సిద్ధాంతాలతో పోరాటం కొనసాగిస్తాం – సీతారాం నాయక్ ● 14 కోట్ల లంబాడీలకు గుర్తింపు ఇవ్వకపోవడం ఘోర అన్యాయం – డిటి నాయక్ ● కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని సమాజం ఇక సహించదు ● ఇక నుండి ఆత్మగౌరవ గర్జన సభలు షురు అంటూ హెచ్చరిక..**

### డిటి నాయక్ గట్టి ఆవేదన..

సభలో డిటి నాయక్ మాట్లాడుతూ, “దేశమంతా లంబాడీల సంఖ్య సుమారు 14 కోట్లకు చేరినా, మనకింకా ప్రత్యేక గుర్తింపు లేదు. మన భాష గోర్ బోలీకి గుర్తింపు లేదు. ప్రభుత్వ నిధులు కూడా సరిపడా లభించడం లేదు. ఇంత పెద్ద జాతి ఉన్నా ఇంత నిర్లక్ష్యం ఎదుర్కోవడం ఘోర అన్యాయం. ఇకపై అలాంటి అన్యాయాన్ని భరించం. దేశవ్యాప్తంగా మన హక్కుల కోసం గళమెత్తుతాం. మన బతుకే కాదు, మన సంస్కృతి, మన పద్ధతులు కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది” అని గట్టిగా హెచ్చరించారు. ఆయన ప్రసంగం సభలోని ప్రతి ఒక్కరికి ఆవేదనతోపాటు పోరాట సంకల్పాన్ని నింపింది.

### సీతారాం నాయక్ అంబేద్కర్ ఆలోచనలతో పిలుపు..

మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ, “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మూడు ప్రధాన సూత్రాలను మేము పాటిస్తున్నాం—సమానత్వం, స్వయంప్రతిష్ఠ, సామాజిక అన్యాయానికి ప్రతిఘటన. కానీ ఇవన్నీ నిలబడాలంటే మా జాతికి గుర్తింపు రావాలి. అంబేద్కర్ స్పష్టం చేశారు: ‘మేము ఫైట్ చేయకపోతే మేమే చరిత్రలో మాయమవుతాం’ అని. అదే వాక్యం నేడు మనకు వర్తిస్తోంది. కాబట్టి ఈ పోరాటం ఆగదు” అని ధ్వజమెత్తారు. అదే ప్రసంగంలో ఆయన మరోసారి దృష్టి ఆకర్షిస్తూ, “లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు లేకపోవడం, నిధులు కేటాయించకపోవడం, గోర్ భాషను పక్కనబెట్టడం.. ఇవన్నీ జాతిని ఇబ్బంది పెట్టే కుట్రలో భాగమేనని, ఈ అన్యాయాలపై సమాజం ఒక్కటిగా లేచి నిలబడాలన్నారు. మన ఏకతే మన బలం” అని అయన పిలుపునిచ్చారు.

### గోర్ బోలీకి న్యాయం కావాలి.. – సత్యవతి రాథోడ్

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రసంగం సభకు ప్రధాన ఆకర్షణగా మారింది. ఆమె స్వరం, ఆవేశం, వాస్తవాల కలయిక సభలోని ప్రతి ఒక్కరిని కదిలించింది. “దేశమంతా చెల్లాచెదురై ఉన్న మనోళ్లను ఒక్కటి చేసి ఎస్టీ జాబితాలో చేర్చాలి” అంటూ ఆమె గళమెత్తగానే సభలో హర్షధ్వానాలు మార్మోగాయి. మిలియన్ల జనాభా మాట్లాడే గోర్ బోలీకి గుర్తింపు ఇవ్వకపోవడం అన్యాయమే కాకుండా, ఒక పెద్ద కుట్రలో భాగమని ఆమె నేరుగా వ్యాఖ్యానించారు. “కుర్చీల్లో కూర్చుని మనల్ని జాబితా నుంచి తొలగించే కుట్రలు పన్నే వారిని సమాజం ఇక సహించదు. వారిని తన్ని తరిమేయాలి” అని ఆమె ఘాటుగా పిలుపునిచ్చారు.

### మాలోత్ కవిత ధృఢ సంకల్పం..

సభలో మాజీ ఎంపీ మాలోత్ కవిత గళమెత్తగానే వేదిక ఉత్సాహంతో నిండిపోయింది. “మన చరిత్ర, మన భాష, మన సంస్కృతి.. అన్ని కలిపి లంబాడీల ప్రత్యేక అస్తిత్వానికి బలమైన పునాది. ఆ అస్తిత్వాన్ని కాపాడుకోవడమే మన గొప్పతనం” అని ఆమె స్పష్టం చేశారు. ఎస్టీ జాబితా నుంచి తొలగించే దుష్టయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఘోషించారు. “మన హక్కుల కోసం ఇక మౌనం కాదు, కదలికే మార్గం. సమాజం అంతా కలిసికట్టుగా కదలాలి” అని ఆమె పిలుపునిచ్చారు. కవిత ప్రసంగం సమాజంలో కొత్త తరం యువతకు ఆత్మవిశ్వాసాన్ని నింపినట్లైంది.

### డాక్టర్ శంకర్ నాయక్ సంకేతం..

సభలో డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, “లంబాడీల హక్కుల పోరాటం కేవలం ఒక జాతి సమస్య కాదు, ఇది సామాజిక న్యాయానికి సంబంధించిన ఉద్యమం. మన భాష, మన సంస్కృతి, మన జీవన శైలిని కాపాడుకోవడమే ఈ పోరాట లక్ష్యం. ఎస్టీ జాబితా నుంచి తొలగించే ఏ ప్రయత్నం జరిగినా, అది చరిత్రను తుడిచేయడమే అవుతుంది. అలాంటి కుట్రలకు తావివ్వం, అవసరమైతే శాంతియుత ఉద్యమాలను మరింత ముమ్మరం చేస్తాం” అని ఆయన హెచ్చరించారు. ఆయన ప్రసంగం యువతలో ఆత్మవిశ్వాసాన్ని, పెద్దల్లో నమ్మకాన్ని నింపినట్టయింది.

### సంజీవ్ నాయక్, రాజ్ కుమార్ జాదవ్.. దృఢ స్వరం

సమాజ నాయకుడు సంజీవ్ నాయక్ మాట్లాడుతూ, “తాండాల్లో పస్తులుండి చదువుకుని పైకి వస్తున్న లంబాడీల ఎదుగుదలనే అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేస్తున్నారు. ఇకపై అలాంటి దాడులకు తావివ్వం” అని మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలు తాండాల నుంచి వచ్చిన పేద కుటుంబాల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించాయి.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం

సభలో పాల్గొన్న వక్తలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు లంబాడీలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడాన్ని ఎండకట్టారు. “అవసరమైనప్పుడు మన ఓట్లు తీసుకుంటారు, కానీ మన హక్కుల కోసం అడిగితే మౌనం వహిస్తున్నారు. ఇది కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి” అని మండిపడ్డారు. అంతేకాక, లంబాడీల సమస్యలను చర్చలోకి తేవడానికి సైతం ఆసక్తి చూపని ప్రభుత్వ ధోరణి వీళ్ళలో మరింత ఆగ్రహానికి కారణమైంది. కొందరు కాంగ్రెస్ మంత్రులు ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆలాంటి నాయకులకు జాతి తరుపున సరైన గుణపాటం చెబుతామని హెచ్చరించారు. ఇందులో ప్రధానంగా పొంగులేటి పాత్రపై వాళ్ళు ఎక్కువగా అనుమానం వ్యక్తపరిచారు.

రాజ్ కుమార్ జాదవ్ కూడా గట్టిగా స్పందించారు. “లంబాడీల హక్కులను తుంగలో తొక్కే యత్నాలు ఇక సాగవు. మన బతుకు, మన సంస్కృతి, మన పద్ధతులు కాపాడుకోవడమే లక్ష్యం. పార్టీలు పక్కనబెట్టి ఒక్కటిగా కదిలితే ఏ ప్రభుత్వం కూడా మనను విస్మరించలేదు ” అని ఆయన గళమెత్తారు. వారి ప్రసంగాలు సమాజంలో ఏకతను పెంచే దిశగా శక్తినిచ్చాయి.

### లంబాడీల భవిష్యత్ పోరాట దిశ..

1. రాజకీయ ఒత్తిడి పెంపు – రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించడం, సభలు, ర్యాలీల రూపంలో గళమెత్తడం.
2. భాషా గుర్తింపు పోరాటం – గోర్ భాషను అధికారికంగా గుర్తింపు పొందేందుకు ఉద్యమాన్ని మరింత బలంగా నడిపించడం.
3. రిజర్వేషన్ రక్షణ – ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే ఏ ప్రయత్నాన్నీ అడ్డుకోవడం.
4. సమాజ ఏకత – పార్టీలు, వర్గాలు, విభేదాలు అన్నీ పక్కనబెట్టి సమాజం ఒకే వేదికపై నిలబడటం.
5. యువత భాగస్వామ్యం – విద్య, ఉద్యోగాల్లో ముందుకు వస్తున్న లంబాడీ యువతను ఉద్యమంలో భాగం చేయడం, కొత్త నాయకత్వాన్ని తయారుచేయడం.

ఈ సభతో లంబాడీ ఉద్యమం కొత్త దిశలోకి అడుగుపెట్టింది. భవిష్యత్తులో ఈ పోరాటం మరింత విస్తృతమవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పోరాటం కేవలం భవిష్యత్ హక్కుల కోసం కాదు, ఒక జాతి అస్తిత్వం, ఆత్మగౌరవం, సంస్కృతి రక్షణ కోసం అనేది స్పష్టమైంది. ఇందిరా పార్కు సభ ఆ సంకల్పానికి నిలువెత్తు రూపమై, రాబోయే రోజుల్లో ఉద్యమానికి మార్గదర్శిగా నిలవనుంది.

## ఆవేశం, ఆత్మగౌరవం కలిసిన సభ..

దేశమంతా చెల్లాచెదురై ఉన్న మనోళ్లందర్నీ ఒక్కటి చేసి ఎస్టీ జాబితాలో చేర్చాలి” అనే నినాదం సభలో మారుమోగింది. మిలియన్ల జనాభా మాట్లాడే గోర్ భాషకు ఎందుకు గుర్తింపు ఇవ్వడంలేదని, కుర్చీల్లో కూర్చుని మనల్ని ఎస్టీ లిస్టు నుంచి తొలగించే కుట్రలు చేస్తున్న చెడ్డ ముఠాలను సమాజం ఎదుర్కోవాలి అంటూ ఆవేశంగా నాయకులూ స్పందించారు. సభలో ప్రతి నినాదం ఒకే సందేశాన్ని ఇచ్చింది. “లంబాడీలు ఇక మూలన కూర్చోవు.” గతంలో 6 శాతం రిజర్వేషన్ ను 10 శాతానికి పెంచుకున్న తమ చరిత్రను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో కూడా అదే ధైర్యం, అదే సత్తాతో పోరాడతామని వక్తలు గట్టిగా ఉద్ఘాటించారు. సభ వాతావరణం ఆవేశం, ఆత్మగౌరవం, సంకల్పం కలిసిన వేదికగా మారింది. సత్యవతి రాథోడ్ ఆవేశం, మాలోత్ కవిత ధృఢ స్వరం, శంకర్ నాయక్, సంజీవ్ నాయక్, రాజ్ కుమార్ జాదవ్ అగ్ని ప్రసంగాలు.. అన్ని కలిపి ఈ సభను ఒక పెద్ద మైలురాయిగా నిలిపాయి. “మన ఆత్మగౌరవం కోసం ఏకమైతే మనలను ఎవ్వరూ ఆపలేరు” అన్న సంకల్పంతో సభ ముగిసింది. ఇందిరా పార్కు నుండి ప్రతిధ్వనించిన ఆ గళం, నేరుగా ప్రభుత్వ గోడలను తాకిందని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

## తల్లి ఆస్తి కోసం అన్నదమ్ముల మధ్య కొట్లాట

- అన్న భార్య,కొడుకుపై నాప రాయితో దాడి
- ఒకరి పరిస్థితి విషమం



**బూర్గంపహాడ్,సెప్టెంబర్19 (ప్రజా జ్యోతి ):** తల్లి ఆస్తి,నగల కోసం ఇద్దరు అన్నదమ్ములు మధ్య ఘర్షణ జరిగిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో చోటుచేసుకుంది. బూర్గంపహాడ్ పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఆసుల నాగిరెడ్డి,ఆసుల రామకృష్ణారెడ్డి అన్నదమ్ములు వ్యవసాయం చేసుకుంటూ జీవినం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా ఇరువురి మధ్య తల్లి వద్ద ఉన్న ఆస్తి, బంగారం కోసం గొడవలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో తల్లి పెద్ద కుమారుడు అయిన నాగిరెడ్డికి నగదు సహాయం చేసిందన్న విషయం తెలుసుకున్న తమ్ముడు రామకృష్ణ రెడ్డి బుధవారం జరిగిన వివాదంలో అన్న నాగిరెడ్డి భార్య పద్మ,కుమారుడు అంజి రెడ్డి లపై తమ్ముడు రామకృష్ణ రెడ్డి,తన కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారు.ఈ క్రమంలో నాగిరెడ్డి భార్య అయిన పద్మ, కుమారుడు అంజిరెడ్డిపై నాప రాయి బండతో తలపై బలంగా కొట్టడంతో అంజిరెడ్డికి గాయాలు కాగా,పద్మ తీవ్ర గాయాలపాలయ్యారు. పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిపై బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## గోపయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సాంబశివరావు

- గోపయ్య చిత్రపటానికి పూలమాలలు



**జూలూరుపాడు,సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రజ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దుద్దుకూరి రామారావు తండ్రి దుద్దుకూరు గోపయ్య అనారోగ్యంతో మరణించటం. బాధాకరమని వారి కుటుంబానికి అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేనీ సాంబశివరావు అన్నారు.శుక్రవారం వెంగన్నపాలెంలోని స్వగృహం నందుకుటుంబ సభ్యులను పరామర్శించి గోపయ్యచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు . ఎమ్మెల్యే వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రనరేంద్ర కుమార్ సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సీపీఐ నాయకులు యాలంకి మధు , పోనేకంటి వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, గుడిమెట్ల సీతయ్య చెరుకుమల్ల రాజేశ్వరరావు, వల మల్ల సామేలు, కొండ వీరయ్య కిలారి ముత్యాలు అనుమల అశోక్ భద్రయ్య, AIYF జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన తప్పనిసరి

- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా: జిల్లా ఎస్పి రోహిత్ రాజు









**ఇల్లందు, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:** సైబర్ నేరాల పట్ల ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పి సందర్శించారు. సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలన్నారు. భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి, కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, కొమరారం, ఇల్లందు, టేకులపల్లి ఎస్ఐలు నాగుల్ మీరా, సూర్య, హసీనా, రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ గేమ్స్ లో టేకులపల్లి, బాలబాలికల ప్రతిభ



**టేకులపల్లి,సెప్టెంబర్19,ప్రజాజ్యోతి:** కొత్తగూడెంలోని రుద్రంపూర్ సెంట్ జోషప్ హైస్కూల్లో ఈనెల 18,19 న జోనల్‌స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో టేకులపల్లి కేజీబీవీ విద్యార్థిని, విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించారు. అండర్ 17 విభాగంలో వాలీబాల్ ( బాలికలు, బాలురు ) ప్రథమ బహుమతి, కబడ్డీ (బాలికలు, బాలురు ) ప్రథమ, ఖోఖో ( బాలికలు ప్రథమ బహుమతి, బాలురు ద్వితీయ బహుమతి, పరుగు పందెంలో 800 మీటర్ల ఎం. అంజయ్య గంగారం కేజీబీవీ పాఠశాల ప్రథమ స్థానం సాధించారు. డిస్క్ త్రో,జావలిన్ త్రో ద్వితీయ బహుమతి, తృతీయా బహుమతి వి. గీతంజలి జిహెచ్ఎస్ టేకులపల్లి విద్యార్థిని కైవసం చేసుకున్నారు.లాంగ్ జంప్ తృతీయ బహుమతి గాయత్రి జిహెచ్ఎస్ టేకులపల్లి, ఓవరాల్ గా టేకులపల్లి విద్యార్థులు బహుమతులు పొందారు. అండర్–14 విభాగంలో ఖోఖో బాలురు, బాలికలు ప్రథమ బహుమతి, కబడ్డీ బాలురు ద్వితీయ, బాలికలు ప్రథమ బహుమతులు, పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్ పుట్ ప్రథమ బహుమతులు గెలుచుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి పిడి పిటిసి బి వెంకటేశ్వర్లు, కస్న, మంగీలాల్, మదన్, సీత, శంకర్, మోతిలాల్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలి

- ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ, భారీ బైక్ ర్యాలీ





**గుండాల ప్రజా జ్యోతి. 18.** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోరుతూ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు శుక్రవారం గుండాల మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కు సమర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నేతలు మైపతి అరుణ్ కుమార్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ లంబాడీలు అక్రమంగా చొరబడి ఆదివాసుల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని ఆరోపించారు 19 76 లో వలస వచ్చిన లంబాడీలు అక్రమంగా రిజర్వేషన్ను దోచుకుంటున్నారని వారిని 342 ఆర్టికల్ క్లాస్ టు ప్రకారం ఎస్టీ జాబితాలో కలపలేదని అక్రమంగా చొరబడి ఆదివాసులకు దక్కవలసిన రిజర్వేషన్లను పూర్తిగా దోచుకుంటున్నారని వీరిని వెంటలే జాబితా నుంచి తొలగించాలన్నారు పూర్తి ఆధారాలతో సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని వారన్నారు ఈనెల 28వ తారీఖున భద్రాచలంలో ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఈ బహిరంగ సభకు మండలంలోని ఆదివాసులంతా తరలిరావాలన్నారు అందులో భాగంగానే ఆదివాసులను ఐక్యం చేస్తూ రిజర్వేషన్ పై అవగాహన కల్పించడంతోపాటు ఆదివాసులను కలవడం కోసం మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఆదివాసి నాయకులు విష్ణు వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు కోరం సీతారాములు వాగబోయిన చంద్రయ్య దొర రామకృష్ణ రమణ బాబు కల్తీ లక్ష్మణ్ ఫోన్ నెంబర్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు ఆళ్ళపల్లి కేజీబీవీ





**ఆళ్ళపల్లి,సెప్టెంబర్19, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు బాలికలు బతుకమ్మలను పేర్చి ఆనందోత్సాహాలతో ఆటలు ఆడి, పాటలు పాడి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు. సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.